# జవహర్ బాల ఆరోగ్య రక్ష

## CHILD HOLISTIC IMPROVEMENT PROGRAMME (CHIP)

ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ

పాఠశాల విద్యాశాఖ

రాజీవ్ విద్యామిషన్ (ఎస్.ఎస్.ఎ)

స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ

...... ల సమన్వయంతో

# ముందుమాట

నవంబర్ 14, 2010 న ప్రారంభించిన "జవహర్ బాల ఆరోగ్య రక్ష", ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమ శాఖ, రాజీవ్ విద్యామిషన్ (సర్వశిక్షా అభియాన్) విద్యాశాఖల సమన్వయంతో నిర్వహించడం తమకందరకు తెలియును.

2011-12 విద్యా సంవత్సరంలో 68 లక్షల మందికి స్క్రీనింగు చేయుట, అందులో 18 లక్షల మంది బాల బాలికలకు ఆరోగ్య కేంద్రం వద్ద చికిత్స చేయుట 5-15 వయస్సు గల 48 వేల మంది పిల్లలకు ఆరోగ్య శ్రీ ద్వారా సర్జరీలు చికిత్స చేయుట జరిగింది.

పాఠశాలకు పిల్లలు క్రమము తప్పకుండ హాజరుకావాలన్న, వయస్సుకు తగ్గ జ్ఞాన సముపార్జన జరగాలన్న, పిల్లల ఆరోగ్య పరిస్థితి కీలకం. స్కూలు విద్యార్థులు, యువత ఆరోగ్యం గురించి ఆరోగ్య విద్య సమాచారాన్ని ఈ పుస్తకం నందు వివరించడం జరిగింది. చికిత్స కంటే నివారణ ముఖ్యం అని చెప్పడం జరిగింది.

గిరిజన ప్రాంత ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాలు, గురుకులాలు, వసతిగృహాల యందలి పిల్లలను పరిశీలించగా అధిక వ్యాధుల తోనూ, 60% కంటే అధికంగా అనీమియా తోనూ బాధ పడుతున్నట్లు మన విశ్లేషణ ద్వారా తెలుస్తుంది.

పాఠశాల ఆరోగ్యం, పోషణ మరియు అందరికీ విద్య మన ప్రధాన లక్ష్యాలు. ఆరోగ్య విద్య, ఆరోగ్య సేవలు, ఆరోగ్యకర వాతావరణం, ప్రజల భాగస్వామ్యం మరియు అందరి సమన్వయము ప్రధాన అంశాలు.

2.5 లక్షల మంది ఉపాధ్యాయులు, పారమెడికల్ సిబ్బంది, అంగన్‌వాడి కార్యకర్తలు, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బందికి శిక్షణ ఇచ్చుట ద్వారా అనీమియా సమస్యను తగ్గించుట జవహర్‌బాల ఆరోగ్య రక్ష లక్ష్యాలను, ప్రధాన అంశాలను సాధించుట ఈ ప్రాజెక్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యము. ఈ కార్యక్రమాల అమలుకు పూర్తి సహకారం అందిస్తున్న శ్రీ శివశంకర్, I.A.S, కమీషనర్ పాఠశాల విద్య, వి. ఉషారాణి, I.A.S, రాజీవ్ విద్యామిషన్ శ్రీ చిరంజీవ్ చౌదరి కమీషనర్ స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మరియు శ్రీ లోకేష్ కుమార్ డి.ఎస్., I.A.S వారిని అభినందిస్తున్నాను.

సమాజంతో భాగస్వాములై పవిత్ర కృషి చేస్తున్న వైద్యశాఖ, విద్యాశాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు మరియు సిబ్బంది అందరికీ ప్రత్యేక ధన్యవాదములు

మీ .........

**ప్రవీణ్ ప్రకాష్,** I.A.S,

కమీషనర్, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ